తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
బుధవారం
02 జులై 2025
పేజీలు : 8
Follow :

# వైద్య వృత్తి అత్యంత పవిత్రమైనది

## డిసిహెచ్ఎస్ డాక్టర్ చిన్న నాయక్



**రామన్నపేట, జూలై1 (జనంసాక్షి):** వైద్య వృత్తి అత్యంత పవిత్రమైనదని యాదాద్రి భువనగిరి జిల్లా డి సి హెచ్ ఎస్ డాక్టర్ చిన్న నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో డాక్టర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్స్ డే ఆ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అథిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్యులను నర్సింగ్, పారా మెడికల్ సిబ్బంది ఘనంగా శాలువాలతో సన్మానించి, పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈసందర్భంగా డీసీహెచ్ఎస్ చిన్నా నాయక్ మాట్లాడుతూ.... వైద్య వృత్తి చాలా పవిత్రమైనదని దేవుడిగా భావించి వైద్యులను కొలుస్తారని అన్నారు. రోగులకు అందుబాటులో ఉంటూ మంచి ఆరోగ్య సేవలు అందించి తమ గౌరవాన్ని పెంపొదించుకోవాల న్నారు. కార్యక్రమంలో వైద్యులు శ్రీనివాస్, మాధవచారి, రాజగోపాల్, దేవేందర్, ఉదయకుమార్, నర్సింగ్ సూపరిండెంట్ విజయలక్ష్మి, హెడ్ నర్సు రాణి, ల్యాబ్ అనాలిస్టు శ్రీనివాస్, రేడియో గ్రాఫర శ్రీనివాస్, సిబ్బంది సతీష్, సాయికుమార్, హహేందర్, శ్రీకాంత్ , శ్రీరాములు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ ఉషారాణిని సన్మానించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**కొండమల్లేపల్లి, జూలై 1 (జనంసాక్షి):** వైద్య వృత్తిలో ప్రజల ఆరోగ్య శ్రేయస్సు కోసం నిరంతరం అంకితభావంతో పనిచేస్తూ రోగులకు చికిత్స చేయడంలో వ్యాధులను నివారించడంలో ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో తమ విశిష్ట సేవలు అందించినందుకు గాను కొండమల్లేపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉషారాణి సేవలను గుర్తించి వారి కృషికి ఫలితంగా మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉషారాణిని ఘనంగా సన్మానించి జిల్లా ఉత్తమ ప్రశంసా పత్రం అందజేశారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉషారాణి మాట్లాడుతూ జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ అవార్డు రావడం సంతోషంగా ఉందని ఈ అవార్డు తన కర్తవ్యాన్ని రెట్టింపు చేసిందన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరెకంటి అంజయ్య



**హుజూర్ నగర్ జూలై 1 (జనంసాక్షి):** దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరెకంటి అంజయ్య కోరారు. మంగళవారం స్థానిక సంఘం కార్యాలయంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన 4 లేబర్ కోడ్ ల వల్ల దేశ కార్మిక వర్గం నష్టపోతుందని, కార్మికులు వ్యతిరేకించినప్పటికీ మొండిగా బిజెపి కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్నందున 2025 జులై 9 దేశవ్యాప్త సమ్మె కు కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని. పిలుపులో భాగంగా నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరూ సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు 1996 చట్ట ప్రకారం ప్రమాదంలో మరణిస్తే ప్రమాద బీమా వర్తింపచేసే పద్ధతి ఈ కోడ్ అమలయితే లేదని, ఉదాహరణకు 20 అడుగుల లోపు పని చేస్తూ ప్రమాదవశాత్తు మరణిస్తే ప్రమాద భీమా వర్తించదని ఈ కోడులలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల మెడలో ఉరితాడు లాంటి ఈ కోడులను ఉపసంహరించు కునేంతవరకు పోరాడేందుకు ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు చల్లా జయకృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి కొమరం రాజు, కోశాధికారి కంచుపాటి రాంబాబు, శీలం వేణు, ఉప్పతల నరేష్, రామకృష్ణ, షేక్ నాగుల మీరా, గోవిందు, వీరస్వామి, ములకలపల్లి పద్మ ,నరసింహారావు, అక్బర్, సాయి, వెంకట్ నర్సయ్య, నాగేశ్వరరావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ జన్మనిస్తే, వైద్యుడు పునర్జన్మ ఇస్తాడు



**చౌటుప్పల్, జూలై 1(జనం సాక్షి ):** అమ్మ జన్మనిస్తే, వైద్యుడు పునర్జన్మ ఇస్తాడని తెలంగాణ హెూమియో డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చినుకని శివప్రసాద్ అన్నారు. చౌటుప్పల్ లోని చోటా స్కూల్లో నిర్వహించిన అంతర్జాతీయ వైద్యుల దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లడుతూ సమాజంలో వైద్యుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ప్రతి విద్యార్థి లక్ష్యంగా పెట్టుకుని చదివి, సేవాధర్మంతో కూడిన వైద్య వృత్తిని ఎంపిక చేసుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ క్రాంతి, ఫౌండేషన్ సభ్యుడు మలిగే ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఆర్టిజన్‌ల సమ్మె సైరన్ ను విజయవంతం చేయాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** విద్యుత్ ఆర్టిజన్ ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 14 నుంచి చేపట్టే విద్యుత్ ఆర్టిజన్ ల సమ్మె సైరన్ ను విజయవంతం చేయాలని టీవీ ఏసి జేఏసీ చైర్మన్ మేడె మారయ్య పిలుపునిచ్చారు. ఆర్టిజన్ విద్యుత్ కార్మికుల నిరవధిక సమ్మెకు సంబంధించించి సర్వసభ సమావేశం నిర్వహించి మాట్లాడారు. యూనియన్లకు సంబంధం లేకుండా ప్రతి ఒక్క ఆర్టిజన్ కార్మికుడు యూనియన్లకు అతీతంగా జూలై 14 నుండి సమ్మెలో పాల్గొనాలని కోరారు. అలాగే ఒకే సంస్థలో రెండు రూల్స్ తీసుకురావడం అన్యాయమని అన్నారు. స్టాండింగ్ ఆర్డర్స్ ను రద్దుచేసి ఏపీఎస్ఈబీ రూల్స్ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కన్వర్షన్ అనేది ఉద్యోగ భద్రత, ఆత్మగౌరవానికి సంబంధించిన అత్యంత కీలకమైన డిమాండ్ అని ఈ నెల 14 నుండి సమ్మెలో పాల్గొంటామని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో విద్యుత్ ఆర్టిజన్ కార్మికులకు న్యాయం చేస్తానని పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఆర్టిజన్ జేఏసీ యూనియన్ నాయకులు రెహమాన్, దయాకర్ రెడ్డి, మురహరి, రామస్వామి, రాఘవ గోపికృష్ణ, నాగయ్య, యాకయ్య, రమేష్, చారి, రవీంద్ర చారి, పరమేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**తిరుమలగిరి (సాగర్) జూలై 01 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులను పరిశీలించి, నూతనంగా నిర్మించిన భవనంలో కి విద్యార్థు లను తక్షణమే మార్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం నిర్వహి స్తున్న పాఠశాల భవనంలో మౌలిక సదు పాయాలు సరిగా లేవని, విద్యార్థులకు కనీస వసతులు కూడా ఏర్పాటు చేయలేదని మండల విద్యాధికారి ని, కేజీబీవీ పాఠశాల ఎస్ఓ లపై ఆగ్రహం వ్యక్తం చేశారు . విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఆదేశించారు. అనంతరం రంగుండ్ల రోడ్డులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణం కోసం ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట అడిషనల్ కలెక్టర్ నారాయణ అమిత్ , అను ముల తహ సిల్దార్ రఘు తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని

## ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాజేష్ నాయక్ డిమాండ్



భువనగిరి టౌన్, జులై 1(జనంసాక్షి) ఎల్ హెచ్ పి ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లో గిరిజన బాలికల హాస్టల్ దగ్గర ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి దీరావత్ రాజేష్ నాయక్ జండా ఆవిష్కరణ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గిరిజన లకు ఇచ్చిన హామీలను అమలు పరచడం చాలా నిర్లక్ష్యంగా చేస్తుంది అని, గిరిజన వర్గాల వారికి మంత్రి పదవి లో స్థానం కల్పించకపోవడం చాలా బాధాకరం,ఎస్ టి కార్పొరేషన్ కింద గిరిజన వర్గాల వాళ్లకు రాజీవ్ యువ వికాస్ స్కీమ్ కింద ఎలాంటి షరతులు లేకుండా లోన్ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు ధరావత్ రాజు నాయక్, జిల్లా ఇంచార్జి భాస్కర్ నాయక్,ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాములు నాయక్, పట్టణ అధ్యక్షుడు మోహన్ నాయక్, జిల్లా నాయకులు నరసింహ నాయక్, గిరిజన విద్యార్థులు తదితరులు పాల్గొనారు.

## వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించండి

### ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



టేకులపల్లి, జులై 1(జనంసాక్షి): అధిక మోతాదులో ఎరువులను, పురుగు మందులను వాడి రైతులు నష్టపోకుండా వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచించారు. కోయగూడెంలో మంగళవారం రైతులకు ఉచితంగా కంది విత్తనాలను ఆయన చేతుల మీదగా పంపిణీ చేశారు. నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్ కింద టేకులపల్లి మండలానికి 21 క్వింటాల్ కంది విత్తనాలు కేటాయించడం జరిగినది. ఇంకా వ్యవసాయ శాఖ కార్యాలయంలో అందుబాటు లో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిని అన్నపూర్ణ తెలిపారు. ఈ కంది విత్తనాలను భూమిలో విత్తుకొని సాగు చేసుకోవడానికి మాత్రమే అందివ్వడం జరుగుతుందని, ఈ విత్తనాలను పురుగుమందుతో విత్తన శుద్ధి చేసి ఉన్నందున తినడానికి వినియోగించరాదని రైతులకు వివరించారు. మండలంలో పత్తి, మొక్కజొన్న, వరి అధికంగా సాగు చేస్తున్నారని, ప్రస్తుతం పత్తి, మొక్కజొన్న పంటలకు డి ఏ పి, 20:20:13,28: 28:0,14:35:14 ఎరువులలో భాస్వరం, నత్రజని, పొటాస్ ఉంటుంది కాబట్టి, వాటిలో యూరియాను కలపొద్దని రైతులకు సూచించారు. భూమిలో విత్తనం వేసిన 25 రోజులకు నానో యూరియా, నానో డీఏపీలను పిచికారి చేసుకోవడంతో మొక్కలు బాగా వృద్ధి చెందుతాయని ఇల్లందు వ్యవసాయ సంచాలకులు లాల్చంద్ అన్నారు. ఎరువు కట్టలను ముందస్తుగా నిలువ చేసుకోకూడదని, అవిరయ్యే అవకాశం ఉంటుందన్నారు. యూరియా, ఇతర ఎరువులు ఎలాంటి కొరత లేదని, ముందస్తుగా కొనుగోలు చేసి నిల్వ చేసుకోవద్దని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ శ్రావణి, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని

## కలిసి తస్మా జిల్లా కమిటీ



భువనగిరి టౌన్, జులై 1(జనంసాక్షి) నూతనంగా ఎన్నికైన యాదాద్రి భువనగిరి జిల్లా గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్య సంఘం శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నీ మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రైవేట్ పాఠశాలల సమస్యలపై చర్చించారు. జులై రెండో శనివారం భువనగిరిలో నిర్వహించనున్న విద్యా సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని కోరారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు అనిల్ కుమార్ ని సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మెరుగు మధు, జిల్లా అధ్యక్షులు పాలకూర్ల వెంకటేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీరాములు, తుంగతుర్తి రంగారావు కోశాధికారి పాండు, సింగన బోయిన సత్యనారాయణ, పూర్ణచందర్, కసుల వెంకన్న కాట చిన్నప్ప, చిన్నన్ సురేష్, తోటకూర యాదయ్య పోచంపల్లి చారి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా లయన్స్ సేవా కేంద్రంలో లయన్స్ క్లబ్ సూర్యాపేట ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పలువురు డాక్టర్లను ఘనంగా సన్మానించారు.లయన్స్ క్లబ్ సూర్యాపేట అధ్యక్షులు మిర్యాల సుధాకర్ మాట్లాడుతూ పట్టణంలోని వైద్యులు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని అన్నారు.ఎటువంటి అనారోగ్య సమస్యలు వచ్చినప్పటికీ తక్కువ ఖర్చుతోనే మన వైద్యులు చికిత్స అందిస్తున్నారని వైద్యులను సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు. లయన్స్ క్లబ్ సూర్యాపేట ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు దాదాపు 20వేల మందిని కలిసి వారికి సహాయం అందించే కార్యక్రమం ఈ సంవత్సరం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. లయన్స్ ఐ హాస్పిటల్ ద్వారా నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నామని, నేత్రదానం కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములు చేస్తున్నామని లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మన్ దోసపాటి గోపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, లయన్స్ క్లబ్ సెక్రటరీ గుండా లక్ష్మయ్య, కోశాధికారి పాశం అనంతరావు, రీజినల్ చైర్మన్ కొండ సతీష్ ,జోన్ చైర్మన్ కొండపల్లి లక్ష్మారెడ్డి, సెక్రటరీ బెజగం ఫణి, ఐ హాస్పిటల్ చైర్మన్ దోసపాటి గోపాల్, సెక్రటరి వుప్పల రాజేంద్రప్రసాద్, జిఎంటి కోఆర్డినేటర్ గుడిపూడి వెంకటేశ్వరరావు, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ నూకల వెంకటరెడ్డి, డిస్టిక్ కోఆర్డినేటర్ బండారు రాజా, ప్రోగ్రాం కన్వీనర్ వాంకుడోతు వెంకన్న, శివరాత్రి రవి, అండెం వెంకన్న, మిర్యాల వెంకటేశ్వర్లు, రాచకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల వైద్యులకు సన్మానం







కల్లూరుజులై 01(జనంసాక్షి) నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా కల్లూరు పట్టణంలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు డాక్టర్ నవ్య కాంత్ డాక్టర్ మౌనిక లను, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, హ్యూమన్ రైట్స్ నేషనల్ వింగ్ ప్రెసిడెంట్ ఎనుములరుక్మిణీ యాదవ్ మండలం లయన్స్ క్లబ్ నిర్వాహకులు రాయల మురళి ధారా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పుర ప్రముఖులు, వక్తలు మాట్లాడుతూ అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తున్నారని అన్నారు. మానవత్వానికి ప్రతిరూపం సమాజానికి దేవదూతలు, ఆరోగ్యానికి రక్షకులు, జీవితానికి దిక్సూచి వైద్యులని పేర్కొన్నారు. అనుకోని సంఘటనలో ప్రమాదాల బారిన పడిన వారిని, వివిధ రకాల వ్యాధులతో అనారోగ్యాల పాలై ప్రాణాపాయ స్థితిలో వైద్యుల వద్దకు వెళ్లిన వారిని ఆప్యాయత ప్రేమానురాగాలతో వైద్య సేవలు అందిస్తూ మానవతా దృక్పథంతో ప్రాణాలు పోస్తున్న డాక్టర్లు సేవలు వెలకట్టలేనివని అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వివిధ రకాల వ్యాధులతో వచ్చే రోగులకు ఉత్తమ సేవలందిస్తూ అనతి కాలంలోనే ప్రజల మన్ననలను పొందిన డాక్టర్ నవ్య కాంత్ , డాక్టర్ మౌనిక,సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వైద్యులు నవ్య కాంత్, డాక్టర్ మౌనిక శృతి మాట్లాడుతూ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో కలిసి అంతా సమన్వయంగా వ్యవహరిస్తూ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఉత్తమవైద్య సేవలు అందించడం సంతృప్తిని ఇస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది గుండపనేని రామారావు, ఫార్మసిస్ట్ అనూష, ఆసుపత్రి కార్మికులు ,ఆశ ,కార్యకర్తలు ఆసుపత్రి సిబ్బంది, ముఖ్యఅతిథిగా లయన్స్ క్లబ్ ఖమ్మం రీజినల్ చైర్ పర్సన్ చలువాది నగేష్, చారు గుండ్ల అచ్యుతరావు, గంగుల నారాయణరావు, గుర్రం వెంకటేశ్వరరావు, నాగు బండి శ్రీనివాసరావు, కొప్పరపు నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కల్లూరు పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు వైద్యులు డాక్టర్ సోమలింగారెడ్డి, డాక్టర్ దాసరి మాధవి, డాక్టర్ రాధాకృష్ణమూర్తి, తదితరులను జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



## అంతర్జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి వారు జిల్లా ఆస్పత్రి వివిధ శాఖల డాక్టర్లకు సన్మానం

భువనగిరి టౌన్, జులై 1(జనంసాక్షి) డాక్టర్ డే సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో 21 మంది వివిధ విభాగాలలో పనిచేస్తున్నా డాక్టర్స్ ను రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి ఘనంగా సన్మానించడం జరిగింది. సభాధ్యక్షులు పలుగుల ఆగేశ్వర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు డిప్యూటీ సూపరిండెంట్ పాండు నాయక్ డాక్టర్స్ డే ప్రాముఖ్యతను తెలియజేశారు. అధ్యక్షులు మాట్లాడుతు డాక్టర్స్ కు కృతజ్ఞతలు తెలపడం, ప్రజా ఆరోగ్యా%శీ% కాపాడుటలో వారి ప్రాముఖ్యతను తెలియజేయడం, ప్రజల ఆరోగ్యానికి అందిస్తున్న సహకారాన్ని గుర్తించడం, డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డాక్టర రాయ్ సంఘ సేవకుడు మరియు రాజకీయ నాయకుడు అతని జయంతి సందర్భంగా డాక్టర్స్ డే నిర్వహిస్తారని అన్నారు. ఈ సందర్భంగా రోటరీక్లబ్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు బలోపేతం చేయాలి అని అన్నారు. కార్యక్రమం ప్రధాన కార్యదర్శి తవిటి నారాయణ, దేవేంద్ర చారి, శెట్టి బాలయ్య, యాదవ్ మాజీ అధ్యక్షులు వందర్ శ్రీనివాసరావు, నర్సింగ్ రావు,నరసింహ యాదవ్, లింగారెడ్డి,నిమ్మయ్య జ్ఞాన ప్రకాష్ రెడ్డి,బుచ్చిరెడ్డి,నెమూరి అశోక్ కుమార్, రెసత్యనారాయణ రెడ్డి, రోటరీ సభ్యులు డాక్టర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు అవకతవకలపై తహసిల్దార్‌కి వినతిపత్రం

## అందజేత బిజెపి పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం



**భువనగిరి టౌన్,జులై 1(జనంసాక్షి)**
భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన వారికి పంపిణీలో అవకతవకలు జరగడంపై తహసిల్దార్ కార్యాలయంలో ఇన్చార్జి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు కాగానే వెంటనే అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేస్తామని చెప్పి కూడా జాప్యం చేస్తూ ఎవరి వార్డులో వాళ్లు ఇందిరమ్మ ఇళ్ల పంపిణీదారుల కమిటీలు అని ఏర్పాటు చేసుకోమని లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు చేస్తూ లబ్ధిదారులను తీవ్ర ఇబ్బంది లకు గురి చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇళ్లలో కేంద్ర ప్రభుత్వం మెజార్టీ వాటా ఇస్తున్న విషయం ప్రజలకు తెలియచేస్తామని అన్నారు. అలాగే మాజీ రాష్ట్ర నాయకులు సూర్వి శ్రీనివాస్ గౌడ్ , జిల్లా అధికార ప్రతినిధి నీలం రమేష్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వద్ద డబ్బులు వసూలు చేసిన కాంగ్రెస్ కార్యకర్తలను వెంటనే అరెస్టు చేసి తగిన చర్యలు తీసుకోవాలని అలాగే లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అర్హుల కోసం పోరాటం చేస్తామని డిమాండ్ చేస్తున్నాము. ఈ సందర్భంగా పాల్గొన్నవారు జిల్లా కౌన్సిల్ మెంబెర్ కోళ్ల బిక్షపతి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జనగాం కవిత నరసింహచారి, పట్నం కపిల్, మేడి కోటేష్, నల్లమాస వెంకటేష్, పట్టణ ప్రధాన కార్యదర్శులు రాళ్లబండి కృష్ణ చారి, ఉడుత భాస్కర్, పట్టణ ఉపాధ్యక్షులు కొల్లోజు సతీష్, యాట వెంకటేష్, పట్టణ కార్యదర్శులు ఇండ్ల సత్యవతి, కొలిచెలిమా మల్లికార్జున్, ఎదుగాని సంతోష్ ,పోతంశెట్టి భరత్, నర్సింగ్, కానుకుంట్ల రమేష్, ఉషా కిరణ్, వాస నర్సింగ్, రావుల సంతోష్,తుమ్మల నాగేష్, ఎరుపుల శివ లబ్ధిదారులక మా వార్డులో అన్యాయం జరిగిందని మాట్లాడారు, గీస కొండల్, గాయపాక పృద్వి, కానుకుర్తి నవీన్, మంగు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాణదాతలుగా నిలుస్తున్న డాక్టర్లు వైద్యుల సేవలు ఎనలేనివి

### స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్యులకు ఘనంగా సన్మానం

**దేవరకొండ, జులై 01(జనంసాక్షి)**
ప్రాణాపాయస్థితిలో ఆసుపత్రులకు వచ్చేవారికి వైద్యులు అందించే సేవలు ఎనలేవని దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్విటి అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాసుపత్రి లో డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా జరిపారు. సూపర్డెంట్ డాక్టర్ రవి ప్రకాష్ మరియు ఆసుపత్రిలోని వైద్యులందరికీ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించారు. వైద్యుల ప్రాముఖ్యతను తెలుపుతూ మెమోరండంను అందజేశారు. తదనంతరం స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్విటి మాట్లాడుతూ వైద్యో నారాయణ హరి, వైద్యులు భగవంతుడితో సమానం, తల్లిదండ్రులు జన్మనిస్తే వారు పునర్జన్మని ఇస్తారని అన్నారు. వైద్యం అంటే ఓ వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే ఓ మహాశక్తిగా ప్రజలకు సేవలు చేస్తున్న వైద్యులకు గౌరవించడం అదృష్టమని అన్నారు.ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరా మహిళా శక్తి భవన్

# నిర్మాణ పనుల పరిశీలన

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
సూర్యాపేట పట్టణంలోని యాదాద్రి టౌన్ షిప్ వద్ద నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన్ పనులను జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు.ఇందిరా మహిళా శక్తి భవన్ ద్వారా జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాలు వారి యొక్క కార్యకలాపాలు,శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసుకొని వారు చేసిన ఉత్పతు లకు మార్కెటింగ్, ఉత్పత్తుల ప్రదర్శన ,మేళాలు, ఆర్థిక కార్యకలాపాల నిర్వహణకు ఈ కార్యాలయం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ డిఈకి తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి వివి అప్పారావు, పంచాయతీ రాజ్ డిఈ మనోహర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సిఐ నవీన్ కుమార్ ను కలిసిన గుర్రంపోడ్ పాత్రికేయులు



**గుర్రంపోడు: జూలై 01 (జనంసాక్షి)**
నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన నవీన్ కుమార్ ను గుర్రంపోడు మండలానికి చెందిన పాత్రికేయులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు శాఖకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె వెలుగు ప్రతినిధి ఎడవెల్లి రమేష్, ఆర్టిఐ నిఘా న్యూస్ రిపోర్టర్ వద్ది రెడ్డి శివారెడ్డి, క్యూ న్యూస్ రిపోర్టర్ కొత్త నాగరాజు, మన తెలంగాణ రిపోర్టర్ బైరెడ్డి రమేష్, మనంసాక్షి రిపోర్టర్ దోటి గణేష్, ప్రజా ప్రతిభ రిపోర్టర్ ఐత రాజు నాగరాజు, జనం సాక్షి రిపోర్టర్ పోలేపల్లి శేఖర్,69టీవీ రిపోర్టర్ ముష్టిపల్లి లింగస్వామి, గ్రేట్ తెలంగాణ రిపోర్టర్ కొండ్రపల్లి గిరి తదితరులు పాల్గొన్నారు.




# 72 గంటల కళాశాలల బంద్‌ను విజయవంతం చేయాలి

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
పెండింగ్ లో ఉన్న 7200 కోట్ల స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ ను తక్షణమే విడుదల చేయాలని పీడీఎస్ యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో పీడీఎస్ యు ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయాలని కోరుతూ నేటి నుంచి మూడు రోజులపాటు నిర్వహించనున్న డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కళాశాల బంద్ గోడ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు.ఫీజు బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని అన్నారు.ఫీజు రియంబర్స్మెంట్ రాక పేద విద్యార్థులు విద్యకు దూరమైతున్నారని అన్నారు. డిగ్రీ, పీజీ చదువుకున్న విద్యార్థులు పై తరగతులకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.రాను రాను ప్రభుత్వాలు స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేయాలని చూస్తున్నాయని అన్నారు. తక్షణమే స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసి పేద విద్యార్థులను ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, మహేష్,నవీన్, వినయ్, సంధ్య, మానస, ప్రసన్న, పవన్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజలకు ఆసరాగా సీఎం రిలీఫ్ ఫండ్

**హుజూర్ నగర్, జూలై 1 (జనంసాక్షి):**
పేద ప్రజలకు ఆసరాగా సీఎం రిలీఫ్ ఫండ్ ఉపయోగపడుతుందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో హుజూర్ నగర్ పట్టణంలోని రెండో వార్డ్ మల్లన్న నగర్ కు చెందిన లబ్ధిదారులు జక్కుల నవ్య, షేక్ హుస్సేన్ లకు 50వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు, ఉపాధ్యక్షులు కోడి ఉపేందర్ యాదవ్ చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా తన్నీరు మల్లికార్జున్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఆసరా అవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా పేద ప్రజలందరికి న్యాయం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**హుజూర్ నగర్, జులై 1 (జనంసాక్షి):**
ఈనెల 9వ తేదీన నిర్వహించే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ అన్నారు. పట్టణ పరిధిలోని గోవిందపురంలో ఏఐటీయూసీ అనుబంధం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ జులై 9 వ తారీఖున తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ, కార్మికులు సమ్మె చేసే హక్కును కాలరాస్తూ, 8 గంటలు పని విధానాన్ని తీసివేసి 12 గంటలకు పెంచాలన్నారు. పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలు రద్దు చేస్తూ పూర్తిగా యజమాన్యాలకు సహకరిస్తూ చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోళ్ల తీసుకురావడం ద్వారా కార్మిక వర్గానికి తీరని అన్యాయం జరుగుతుందని 9 వ తారీఖున జరిగే సార్వత్రిక



సమ్మె విజయాంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెట్టి ప్రసాదు, మండల అధ్యక్షులు ముడుసు పాపారావు, బొప్పన రాజు, మెండెం రాము, లక్ష్మల్ల నరేష్, దాసరి ధనమూర్తి, తెల్లమల్ల మధు, గంపల కొండలు, విటిమల్ల మట్టయ్య, తుమ్మకోమా నాంజి, కామల్ల సుందర్రావు, దాసరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ వందేండ్ల ఒరవడితో ప్రజా పోరాటాలు

- ఖమ్మంరూరల్, ఏదులాపురం మున్సిపాలిటీలో అన్ని గ్రామాల్లో శాఖల ఏర్పాటు
- విలేకరుల సమావేశంలో సిపిఐ మండల కమిటీ నిర్ణయం

**ఖమ్మం రూరల్, జూలై 01:(జనం సాక్షి)**
వందేండ్ల సిపిఐ పార్టీ చరిత్రకు వన్నెతెచ్చేలా...నూతన ఒరవడితో ప్రజా పోరాటాలకు నాంది పలకబోతున్నట్టు సిపిఐ ఖమ్మం రూరల్ మండలం, ఎదులాపురం మున్సిపాలిటీ ఉమ్మడి కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ తెలిపారు. మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులో గల దండి రంగారావు నివాసంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మండలం మహాసభలో తీసుకున్న నిర్ణయాలను వెల్లడించారు... 100 సంవత్సరాల చరిత్ర కలిగిన సిపిఐ సాధించిన హక్కులు , పోరాటాలు ఈనాటి తరానికి తెలియజేస్తూ ఇంటింటా... వాడ వాడ ప్రచారం చేయబోతున్నట్లు వివరించారు . అలాగే పదివేల కుటుంబాలకు తక్కువ కాకుండా పార్టీ నిధికి విరాళాల సేకరణ చేసే దిశగా నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. పార్టీ విస్తరణ కోసం ఖమ్మం రూరల్ మండలంలోని గ్రామాలు, ఎదులాపురం మున్సిపాలిటీలోని అన్ని డివిజన్లో శాఖలు ఏర్పాటుకు కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు. ప్రధానంగా ఈ ప్రాంతాలలో ప్రజా సమస్యలను గుర్తించి, తద్వారా ప్రజా సంబంధాలను విస్తృత పరచుకోవడం



జరుగుతుందన్నారు . యువ నాయకత్వానికి బాధ్యతలు అప్పగించి అన్ని ప్రజాసంఘాలను నిర్మించడంతోపాటు వాటి ద్వారా బహుముఖ కార్యక్రమాలు చేపట్టి పార్టీ ఉద్యమాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. మండల మహాసభ తీర్మానాలైన రైతులకు రూ. రెండు లక్షలు మాఫీ, 2 లక్షల పైబడిన రైతులకు రెండు లక్షల మాఫీ వర్తింపు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ల స్థలాలు గుర్తించిన అర్హులందరికీ మంజూరు, ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో పేదల ఇండ్లు, స్థలాల సమస్యను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరిష్కరించాలని కోరారు. అలాగే ఖమ్మం రూరల్ మండలంలోని పేద ప్రజలకు ఇండ్లు, స్థలాలు మంజూరయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పథకంలో భాగంగా మహాలక్ష్మి రూ. 2వేలా50పవందలు, భూమిలేని వ్యవసాయ కూలీలందరికీ సంవత్సరానికి రూ. 12000 వేలు, నిరుద్యోగ భృతి రూ. 5000 వేలు, వృద్ధులు, వితంతులు, వికాలాంగుల పెన్షన్లులో ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి పెంపు చేసి అందజేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీతో ఉన్న మైత్రి మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ప్రయోజనాల అనుగుణంగా కొనసాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఉన్నం రంగారావు, చెరుకుపల్లి భాస్కర్, కళింగి మోహన్ రావు, బానోతు రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్స్ డే ఘనంగా నిర్వహణ

### చంద్రుగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో వేడుకలు

**చంద్రుగొండ, జూలై 1( జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండల ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. మండల వైద్యాధికారిణి డాక్టర్ కనకం తనుజ, వైద్యాధికారి డాక్టర్ వెంకటప్రసాద్ లకు ఆసుపత్రి సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి హర్షాతిరేకంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన వైద్యులు,డాక్టర్స్ డే వంటి సందర్భాలు వైద్య వృత్తి పట్ల సమాజంలో గౌరవాన్ని పెంచుతాయి. ప్రజల సహకారంతో వైద్యం మరింత సమర్థవంతంగా అందించగలము. ప్రతి ఒక్కరూ ఆరోగ్యపరంగా చైతన్యవంతంగా ఉండాలన్నదే మా ఆకాంక్ష అని అన్నారు.వైద్య సిబ్బంది, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీవాత్సల్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేత



**కొండమల్లేపల్లి, జులై 1 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జోగ్య తండాలో ఉన్న సోలిడార్ బదిరుల పాఠశాల విద్యార్థులకు శ్రీవాత్సల్య ఫౌండేషన్ అధ్యక్షురాలు జయ మాధురి, జనరల్ సెక్రటరీ అబ్బూరి హృతిక్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ కోళ్ల సుజాత ఆధ్వర్యంలో మంగళవారం అంధ చెవిటి మూగ విద్యార్థులకు బాగ్స్, నోట్ బుక్స్, పెన్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీవాత్సల్య ఫౌండేషన్ అధ్యక్షురాలు జయమాధురి మాట్లాడుతూ సమాజంలో అంగవైకల్యం ఉన్న విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని మూగ చెవిటి అంధ విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పించడం ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. అంగవైకల్యం ఉన్న విద్యార్థులకు చదువుపై ఆసక్తి కలిగే విధంగా మరిన్ని కార్యక్రమాలను చేపట్టాలని పాఠశాల ఆధ్యాపక బృందానికి సూచించారు. చెవిటి మూగ విద్యార్థులకు బ్యాగ్స్, నోట్ బుక్స్, పెన్స్ ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. వారితోపాటు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సిఈఓ పల్లా తిరుపతిరెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ వినోద్ కుమార్, పాఠశాల ఇంచార్జ్ సురేష్ కుమార్, ఫీల్డ్ కోఆర్డినేటర్ చంద్రయ్య, ఆఫీస్ ఇంచార్జ్ సైదా, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సమస్యలు పరిష్కరించాలని రిలే నిరాహార దీక్ష

**భూదాన్ పోచంపల్లి, జూలై 1(జనం సాక్షి):**
చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో మంగళవారం పద్మశాలి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేసారు. ఈ సందర్భంగా చేనేత జౌళి శాఖ ఏడి కి చేనేత సమస్యల పరిష్కారానికై వినతి పత్రం అందజేశారు. ఇందుకు ఏడి సానుకూలంగా స్పందించారని, సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లి చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని చేనేత కార్మిక నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామల కైలాసం, ధనంజయ, బిర్రు ఉప్పలయ్య, మిరియాల కృష్ణమూర్తి, ఎల్లయ్య, పెద్ది సత్తయ్య, బొడ్డు హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## జూలై 9 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

నేరేడుచర్ల( జనంసాక్షి ):
. జూలై 9 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని నేరేడుచర్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కు, సమ్మె నోటీసు ఇచ్చారు.అనంతరం ఆశల సమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ నీల రామ్మూర్తి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడలు కార్మిక హక్కులు కాలు రాసేవిగా ఉన్నాయని కార్మికులను బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడులను రద్దుచేసి పాత చట్టాలను అమలు చేయాలని, ఆశాలు అధిక పని ఒత్తిడితో మానసికంగా నలిగిపోతున్నారని ఆశలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ఆశాలకు హెల్త్ ఇన్సూరెన్స్ ఆశాలు గ్రామాలలో డ్యూటీకి వెళ్లే సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆశాలకు ప్రమాద బీమా కల్పించాలని ఆశలకు సీనియార్టీ ప్రకారం పదోన్నతి కల్పించాలని ఆశాలకు ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ ఇవ్వాలని ఆశలను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించి ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే అన్ని సౌకర్యాలు ఆశాలకు కూడా కల్పించాలని గ్రామాలలో ప్రజల ఆరోగ్యంగా ఉండటానికి ఆశాలు నిరంతరం శ్రమిస్తున్నారని ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఆశాలకు ప్రాధాన్య ఇవ్వాలని జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ అధ్యక్షులు తులసి, యశోద, లక్ష్మి , మంజుల, స్వర్ణ, ధనలక్ష్మి, జ్యోతి, స్వప్న, పాల్గొన్నారు

## పుల్లయ్య బంజర సమీపాన వాగుపై నిర్మించిన తాత్కాలిక డైవర్షన్ రోడ్డుకు గండి

**కల్లూరు జూలై 01(జనం సాక్షి)**
మండల పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామ సమీపాన వాగుపై లో లెవెల్ వంతెన స్థానంలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మిస్తున్నారు . ప్రజలు రాకపోకలు కొనసాగించేందుకు గాను వాగు పైన డైవర్షన్ రోడ్డు నిర్మించడం జరిగింది.



సోమవారం రాత్రి ఆకస్మికంగా కురిసిన భారీ వర్షానికి డైవర్షన్ రోడ్డు గండి పడింది. పుల్లయ్య బంజర సమీపానగల వాగు ప్రతి వర్షాకాలంలో భారీ వర్షాలు వచ్చినప్పుడు పొంగిపొర్లుతూ కల్లూరు టు పుల్లయ్య బంజర గ్రామాల మధ్య రాకపోకలు నిలిచి పోతుండేవి. వాగు పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్తులు సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దృష్టి తీసుకెళ్లడంతో నిధులు మంజూరు చేయటం జరిగింది. దీంతో సదరు పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ గత వేసవి కాలంలో బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టారు. కల్లూరు నుండి, పుల్లయ్య బంజర, పడమరలోకారం, తూర్పులోకారం గ్రామాలకు రాకపోకలు జరిగేందుకు తాత్కాలికంగా నిర్మించిన డైవర్షన్ రోడ్డు భారీ వర్షం పడటంతో వాగు వరద నీటి ప్రవాహంతో ఉధృతంగా పొంగి ప్రవహించడంతో డైవర్షన్ రోడ్డుకు గండి పడి రాకపోకలు నిలిచిపోయాయి. ఈ విషయాన్ని స్థానికులు ఆర్ అండ్ బి ఏ ఈ కి దృష్టి తీసుకోవడంతో ప్రస్తుతం నిర్మించిన బ్రిడ్జిమీద నడవడం కోసం తాత్కాలిక ఏర్పాటు చేశారు. కానీ ద్విచక్ర వాహనాలు సైతం రాకపోకలు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు .వరద తగ్గిన వెంటనే డైవర్షన్ రోడ్డు నిర్మించాలని పుల్లయ్య బంజర గ్రామస్తు కోరుతున్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

**డాక్టర్ నరేష్ మామిడి**
**వెన్నెల హాస్పిటల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**





**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** రక్తదానం ప్రాణదానంతో సమానమని వెన్నెల హాస్పిటల్ జనరల్ అండ్ చాతీ వ్యాధి నిపుణులు డాక్టర్ నరేష్ మామిడి అన్నారు.మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా జిల్లా కేంద్రంలోని వెన్నెల హాస్పిటల్ లో రక్తదానం శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక మంది రోగులు అత్యవసర సమయాల్లో రక్తం అందక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. రక్తదానంపై అపోహలను వీడి ముందుకు వచ్చి రక్తదానం చేయడం వల్ల పలువురి ప్రాణాలను కాపాడుకోవచ్చని అన్నారు. రక్తదానాన్ని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని కోరారు. రోడ్డు ప్రమాదాలు, డెలివరీ కేసులు, కీమోథెరపీ, తలసేమియా బాధితులు, సర్జరీలు,అత్యవసర కేసుల్లో రక్తదానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని అన్నారు. కోట్లమంది జనాభా ఉన్న మనదేశంలో వేల సంఖ్యలో బ్లడ్ బ్యాంకులు ఉన్నాయన్నారు. రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చే దాతలకు తప్పనిసరిగా వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, దీని వల్ల వారి ఆరోగ్య పరిస్థితిని కూడా తెలుసుకొని జాగ్రత్త పడవచ్చని అన్నారు.మానవ మనుగడలో వైద్యుల పాత్ర మరువలేనిదని, వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెన్నెల ఆస్పత్రి డైరెక్టర్లు బయ్య నారాయణ, బయ్య దయాకర్, డాక్టర్ నజీర్, సిబ్బంది నవిల్లె నాగరాజు, పేరెల్లి రియాజ్, సోమగాని సందీప్, మద్దెల రమ్య, రావుల మాధురి, నకిరెకంటి సాయి, ఇంకొల్లు శ్రీకాంత్, షేక్ నజీర్ బాబు, ఉప్పల చైతన్య, రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.



## మధిర సేవా సమితి ఆధ్వర్యంలో

# ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

**మధిర, జూలై 1 జనంసాక్షి:** డాక్టర్స్ డే సందర్భంగా మధిర సేవా సమితి ఆధ్వర్యంలో మధిర ప్రజా వైద్యశాల డాక్టర్లు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, వాసిరెడ్డి సతీష్, శ్రీదేవికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతుల ప్రసాదరావు మాట్లాడుతూ మధిరలో 1968 జూన్ 27న డాక్టర్ వాసిరెడ్డి రామనాథం నేతృత్వంలో ప్రముఖ వైద్యులు డా: యలమంచిలి రాధాకృష్ణమూర్తిచే ప్రారంభించిన ప్రజా వైద్యశాల నేటి వరకు నిర్విరామంగా, నిరాఘటంగా ప్రజలకు వైద్య సేవలు అందించారని కొనియాడారు.పేదలకు ఉచిత వైద్యం అందించడంలో డాక్టర్ రామనాథం గారు ఎప్పుడు ముందుండేవారిని తెలిపారు. అదే వరవడిని ఆయన కుమారుడు– కోడలు డాక్టర్ సతీష్ శ్రీదేవి కొనసాగించి నేడు అత్యుత్తమంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ వాసిరెడ్డి రామనాథం గారు మాట్లాడుతూ 57 సంవత్సరాల క్రితం ప్రారంభించిన ప్రజా వైద్యశాల ను మధిర పరిసర ప్రాంత ప్రజలు బాగా ఆదరించారని తెలిపారు. అంతే కాకుండా ఇప్పటికీ వైద్యశాల ద్వారా అత్యుత్తమంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇదే వృత్తిని తమ వారసులు కూడా కొనసాగించి అత్యుత్తమ వైద్య సేవలు అందించటం గర్వకారణంగా ఉందన్నారు.ఈ సందర్భంగా మధిర సేవా సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతుల ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి మువ్వా రామకృష్ణ, కుంచం కృష్ణారావు, చల్లా సత్యనారాయణ,వందనపుశ్రీనివాసరావు,షేక్ జహంగీర్, వేముల నవీన్ కుమార్,వట్టే సైదులు,బాహటం శ్రీనివాసరాజు, జల్లా రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన నాగ పద్మ

**ప్రభుత్వంరిటైర్డ్ ఉపాధ్యాయులకు అన్ని రకాల బెనిఫిట్స్ తక్షణమే చెల్లించాలి..**






**కల్లూరు జూలై 01(జనంసాక్షి)** ప్రాథమిక విద్యలో విద్యార్థులకు అంకితభావంతో అక్షరాలు నేర్పి ఎందరో విద్యార్థులకు అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన వాసిరెడ్డి నాగ పద్మ ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చి ఆదర్శంగా నిలిచారని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే రంజాన్ అలీ పేర్కొన్నారు. గత 39 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి సోమవారం కల్లూరు లోనిమండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం గా వాసిరెడ్డి నాగ పద్మ ఉద్యోగ విరమణ చేశారు .ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాలు, పలువురు జర్నలిస్టు మిత్రులు, బంధుమిత్రులు, నవతెలంగాణ సీనియర్ జర్నలిస్ట్ పాటిబండ్ల సాంబశివరావు, వాసిరెడ్డి నాగ పద్మ దంపతులను శాలువాలు పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు పాఠశాల హెచ్ఎం వరకా రామారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో క్రమశిక్షణతో సమయపాలన పాటిస్తూ తాను చేపట్టిన విధులకు సమర్థవంతంగా ఎలాంటి రిమార్కు లేకుండా వృత్తిలో కొనసాగారని కొనియాడారు. అనంతరం యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే రంజాన్ అలీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయటానికి ఉపాధ్యాయులు అంకితభావంతో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని అన్నారు. సుదీర్ఘకాలంగా ప్రభుత్వ ఆధీనంలో పనిచేసే ఉద్యోగ విరమణ చేసినప్పటికీ ప్రభుత్వం రిటైర్డ్ ఉపాధ్యాయులకు అందించాల్సిన అన్ని రకాల బెనిఫిట్స్ సకాలంలో అందించకుండా ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంతోపాటు పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం పాఠశాలల బలోపేతం చేయటానికి ప్రభుత్వం కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు రాయల నాగేశ్వరరావు కొడిసిన విజయ్ కుమార్ పి ఆర్ టి యు నాయకులు పాకాల రమేష్, జర్నలిస్టు మిత్రులు బొల్లం రామారావు, గంగుల గోపి, అబ్దుల్ మున్నాఫ్, ఎండి అబ్బాస్ బొల్లం శంకర్ లతో పాటు రిటైర్డ్ హెచ్ఎం నున్న కృష్ణయ్య రిటైర్డ్ ఉపాధ్యాయులు ఫ్రాన్సిస్ వేల్పుల కృష్ణయ్య ఎస్ పుల్లారావు మాజీ జడ్పిటిసి కట్ల అజయ్ కుమార్ ఏఎంసీ చైర్మన్ భాగం నేరజాదేవి ప్రభాకర్ చౌదరి, కే హెచ్ ప్రసాద్ శ్రీలం సత్యనారాయణ రెడ్డి తన్నీరు కృష్ణార్జునరావ్ మాదాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రేగుల తండాలో

# డ్రైనేజీ నిర్మించాలి..



ఖమ్మం రూరల్,జూలై 01:(జనం సాక్షి) మండలంలోని కాచిరాజుగూడెం పంచాయతీ పరిధిలోని రేగులతండా గ్రామంలో అంతర్గత రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని,చిన్న వర్షానికే రోడ్లుపై బురద నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం మండల నాయకులు పొన్నం వెంకటరమణ అన్నారు.గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి రేగుల తండాలో రోడ్లన్నీ బురదమయమయి దుర్వాసన వస్తున్నదని సీపీఎం బృందం ఆధ్వర్యంలో మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా పొన్నం వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్రమంత్రి పొంగులేటి నియోజకవర్గంలో గిరిజన తండాలపై వివక్ష చూపెట్టడం దారుణం అన్నారు.మంత్రి స్పందించి తక్షణమే డ్రైనేజీ నిర్మించి తండాలను వ్యాధుల బారిన పడకుండా కాపాడాలని కోరారు.రేగుల తండ గ్రామంలో డ్రైనేజీ నిర్మించాలని సంతకాలు సేకరించి గ్రామపంచాయతీ కార్యదర్శి సునీతకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పొన్నం భాస్కరరావు,బాణోత్ భద్రు,పొన్నం మురళి,చాంద్ పాషా,మేడబోయిన రామనాథం,ధరావత్ హుస్సేన్,గుగులోత్ శ్రీను,ధరావత్ శంకర్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను

# జయప్రదం చేయండి

**సీఐటీయు ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల సమ్మె నోటీసు**



**టేపలపల్లి, జూలై 1(జనంసాక్షి):** మండలంలోని సులానగర్ పీహెచ్సీ లో జూలై 9 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని కోరుతూ సీఐటీయు ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక వైద్యాధికారికి సమ్మె నోటీసును ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయు నాయకులు అందజేశారు.అనంతరం యూనియన్ నేత మజహరి అధ్యక్షతన జరిగిన సభలో సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రధాని నరేంద్ర మోదీ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తున్నారని, కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న రని అందులో భాగంగా కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చారని లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తు జూలై 9 తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కదుడుల వీరన్న,స్వరూప,శిరోమణి,చైతన్య,మంగ, నీల మాధవి తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9న జరిగే అఖిల భారత సమ్మెను విజయవంతం చేయండి



**ఆత్మకూరు (యస్) (జనంసాక్షి):** నాలుగు లేబర్ కోడ్ ల రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమల రక్షణకై దేశ వ్యాప్తంగా జూలై 9న జరిగే అఖిల భారత సమ్మె విజయవంతం చేయాలని పాత సూర్యాపేట గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టీ యు జిల్లా కమిటీ సభ్యులు సామ నర్సిరెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గం 50 కోట్లపైగా ఉన్నారని,వీరికి ఉన్నటువంటి హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తున్నారని అన్నారు. కార్మిక చట్టాల రద్దు, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ. కనీస వేతనాల పెంపు. ఉద్యోగ భద్రత. ఉపాధి హక్కుల సాధనకై దేశ రక్షణకై సార్వత్రిక సమ్మె జరుగుతుందని అన్నారు. 8.గంటల పని దినాన్ని పరిరక్షించాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీం కార్మికులకు కనీస వేతనం 26.000/- ఇవ్వాలని తదితర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పనున్నారని, దీనితో కార్మికులు సంక్షేమ పథకాలు కోల్పోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. సంక్షేమ పథకాలు పొందటానికి ప్రభుత్వం అనేక కోర్రీలు పెడుతుందని, ఇది కార్మిక వర్గానికి తీవ్రనష్టకరమైందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కార్మిక సంక్షేమ పథకాలను మెరుగుపరచాలని, గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు.భవన నిర్మాణ కార్మికులు జులై 9న జరిగే సమ్మెలో పాల్గొనీ విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం (ఐఎఫ్ టి యు) మండల అధ్యక్షులు సూరారపు వెంకన్న , గ్రామ అధ్యక్షులు ఎడ్ల సైదులు, గ్రామ ప్రధాన కార్యదర్శి ఎడ్ల నాగేందర్, గ్రామ కమిటీ నాయకులు తలకొప్పుల ఎల్లయ్య, దప్పు మంగయ్య, పల్సరాజు, చెరుకుపల్లి వీరయ్య, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల సహాయ కార్యదర్శి సూరారపు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## వైద్యుల దినోత్సవం సందర్భంగా ఘన సన్మానం

**నేరేడుచర్ల(జనంసాక్షి) :** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో నేరేడుచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పున్న నాగిని, డాక్టర్ శృతి,డాక్టర్ సౌమ్యశ్రీ, బస్తీ దవాఖాన డాక్టర్ సాయిరాం లను, లయన్స్ క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి నేతృత్వంలో సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యులు సమాజానికి ఎనలేని సేవలందిస్తున్నారని,వారిని గౌరవించడం మన సమాజ బాధ్యత, వారి సేవలు ఎనలేనివి అని వారు సమాజంలో గొప్ప ఉన్నతమైన స్థానాన్ని పొంది అందరి మన్ననలు పొందుతున్నారని వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ సీతారామరెడ్డి, డిస్టిక్ చైర్‌పర్సన్ బట్టు మధు, ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్, కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు, పూర్వ అధ్యక్షులు రామస్వామి, కందిబండ శ్రీనివాస్, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, కీత కనకయ్య, బాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## మండల సిపిఐ పార్టీ కార్యదర్శిగా రామ్ చందర్

**టేకులపల్లి, జూలై 1(జనంసాక్షి):** టేకులపల్లి మండలం సిపిఐ పార్టీ కార్యదర్శిగా గుగులోతు రామచందర్ తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టేకులపల్లి మండల సిపిఐ పార్టీ 13వ మహాసభ జరిగింది. ఈ మహాసభలో ముఖ్య అతిథులుగా సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె షాబీర్ పాషా, ఇల్లందు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె సారయ్య పాల్గొని నూతన కార్యదర్శి వర్గం ఐదుగురు, కార్యవర్గం 11 మంది, కౌన్సిల్ 27 మందిని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా తిరిగి గుగులోత్ రామ్ చందర్ ను, సహాయ కార్యదర్శులుగా అయిత శ్రీరాములు, ఐల నాగార్జున చారి, కార్యదర్శి వర్గం ఎజ్జు భాస్కర్, గూగులోత్ శ్రీను, కార్యవర్గం బానోత్ వీరన్న, కిర్లపూడి సుందర్ పాల్, దేగల రమేష్, గూగులోత్ సోనీ, జోగా కృష్ణవేణి,రాయల ఇందిర లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యదర్శి రామ్ చందర్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకముతో జిల్లా పార్టీ, నియోజవర్గ పార్టీ ఉంచిన విశ్వాసాన్ని మండలంలోని అన్ని పంచాయతీలో పార్టీని బలో పేతం చేస్తానని, తన వంతు కృషి చేస్తానని, పార్టీ అభివృద్ధితో పాటు కార్మికుల హక్కుల కొరకు పోరాటం చేస్తామని, ప్రజా సంఘా లను ఏర్పాటు చేసి నూతన నాయకత్వాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**నేరేడుచర్ల (జనంసాక్షి) :** నీటి పారుదల శాఖ మరియు సివిల్ సప్లై శాఖ మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో నేరేడుచర్ల మండలంలో దాసారం గ్రామానికి చెందిన పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొనతం చిన్న వెంకట రెడ్డి,కట్ట రామారావు చేతుల మీదగా సాలయ్య 60 000, కోడి శ్రవణ్ 46000 ,సంకల మద్ది వెంక రెడ్డి 47,500, మొత్తం 1,53,500 , చెక్కులు అందజేశారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద వర్గాల వారికి ఆపదలో ఉన్నటువంటి వారికి హాస్పటల్లో చికిత్స కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా , మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సహకారంతో వేలాది మందికి సహాయం అందించడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట రామారావు, పేర్వాల రంగారెడ్డి, కొనతం రాంరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మచ్చ శీను, పగిడి నవీన్, కోన సత్యనారాయణ, వీరబాబు, సిరికొండ లక్ష్మణ్ , భార్గవ సైదులు, పెండెం హరిబాబు, పెరమళ్ళ శ్రీనివాస్,ఆర్కే తదితరులు పాల్గొన్నారు.



## పొంగులేటి క్యాంపు కార్యాలయంలో లో టిజి ఓబీసీ వైస్ చైర్మన్ హారిక నాయుడు పుట్టినరోజు వేడుకలు

ఖమ్మం, జులై 01(జనం సాక్షి)
ఖమ్మం మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డితెలంగాణ ఓబీసీ వైస్ చైర్మన్ హారిక నాయుడు జన్మదిన వేడుకలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించరు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు నా పుట్టినరోజు సందర్భంగా ఆశీస్సులు, శుభాకాంక్షలు తెలియజేసిన నా సోదరులు , సోదరీమనులు , బంధువులు, మిత్రులు ప్రతిఒకరికి వారందరికీ..అలాగే పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన నా వారందరికీ హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు. నా ప్రతి అడుగులో నాకు తోడుగా ఉండి, నన్ను నడిపిస్తూ వెలకట్టలేని అభిమానాన్ని చూపిస్తున్న కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిది అని ఆమె అన్నారు

## పేద విద్యార్థికి గండూరి కృపాకర్ చేయూత



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లా కేంద్రం లోని విద్యానగర్ కు చెందిన పేద విద్యార్థి ఎనగందుల ఉదయ్ సాయికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు గండూరి కృపాకర్ చేయూతనందించారు. సూర్యాపేటలో 10వ తరగతి పూర్తి చేసుకుని ఇంటర్మీడియట్ చదివేందుకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఎనగందుల రవి కుమారుడు ఉదయ్ కిరణ్ కు సోమవారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి చేతుల మీదుగా రూ.10500 ఆర్థికసాయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఉదయసాయితో పాటు కుటుంబ సభ్యులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వరి విత్తన శుద్ధిపై రైతులుకి అవగాహన సదస్సు..

**చింతకాని, జులై 01(జనం సాక్షి)**
వరి సాగు చేసే రైతులు మొదటి స్నారు జల్లేటప్పుడు విత్తనాన్ని శుద్ధి చేసి నారుమడిలో చల్లాలని మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర తెలిపారు. మంగళవారం మండల పరిధిలో నాగులవంచ రైతు వేదిక లో రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. దీనిలో భాగంగా రైతులకు నానో యూరియా వాడకం మరియు దాని వలన కలుగు లాభాలు వివరించడం జరిగింది. అలాగే వరి పంటలో విత్తన శుద్ధి చేయడం వలన కలుగు లాభాలను వివరించడం జరిగింది. డెమో ద్వారా రైతులకు విత్తనశుద్ధిని ప్రాక్టికల్ గా చేపించడం జరిగింది మరియు ఆయిల్ ఫామ్ పంట గురించి దాని వల్ల కలుగు లాభాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ మానస వ్యవసాయ విస్తరణ అధికారులు కళ్యాణి కార్తీక్



మరియు రైతులు పాల్గొనడం జరిగింది

